ألنَّاجيَّات

naji*naaman*
an-najiyyat

నాజీ నామాన్ కవిత్వం



Dr. Lanka Siva Rama Prasad

డాక్టర్ లంకా శివరామప్రసాద్

నాజీ నామాన్ కవిత్వం

NAJI NAAMAN POETRY

naji naaman

an-najiyyat

స్వేచ్ఛానువాదం

డాక్టర్ లంకా శివరామప్రసాద్

Dr. Lanka Siva Rama Prasad

Naji Naaman Poetry
AN-NAJIYYAT
నాజీ నామాన్ కవిత్వం

Translated by

Dr. Lanka Siva Rama Prasad

✧✧✧————————————————✧✧✧

May 2019

All rights reserved

Copyright @ 2019

Naji Naaman - Lebanon.

For Copies:

Dr. Lanka Siva Rama Prasad
Srijana Lokam / Writer's Corner
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com
www.anuvaadham.com

Cover Design & Post Script :

Prakash Pula

Printed at :

Vasavi Printers
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

This book is presented to...

Naji Naaman



Born at Harissa (Lebanon) on May 19, 1954, **Naji Naaman** is a humanist, a writer and a culture promoter. Nicknamed "the crazy about gratis culture", he is trying to globalize such culture. In order to do this, he offers up his work and his money, and even gets into debts. Owner of Maison Naaman pour la Culture (1979), he established the Free Book Series in 1991, a series of annual literary prizes in 2002 (Naji Naaman literary prizes), another series of annual targeted literary prizes in 2007, as well as a literary and cultural salon (Wednesday Gathering) and a writing workshop. In 2008, he established a chain of public kiosks for free books, and a library of series and complete works. He created in 2011 the Naji Naaman Foundation for Gratis Culture (FGC), a non-governmental and non-profit organization. He inaugurated in 2012 "Mitri and Angélique Naaman Commemorative Room", and launched "The International Day for Gratis Culture" as well as a "Cultural Tourism" program. In 2013, he faced new challenges: "The Writers Museum – Fingerprints", the "Suites of Books presented to National and Public Libraries" and the "Monday Literary and Cultural Circle". With more than eighty eight titles including several literary works, he is translated into more than fifty five languages. Member of the Arab Cultural Academy, 2015; winner of the International Grand Prize of Poetry, Romania, 2002; he is nominated to several prizes, including the Premi Internacional Catalunya (since 2004). Recipient of a Ph. D. in Law and decorated by the IOISCW, 2014; a tribute was paid to him at the Avetik Isahakyan Central Library (Yerevan - Armenia), and Hranush Hakobyan, Minister of Diaspora, awarded him the decoration of the Armenian president Serzh Sargsyan, 2015. In 2017, he is President of the first Festival of Aphorists held in Tecuci (Romania), and is granted the title of Honorary Ambassador for Culture. He received the Aurora (Arshaluys) Mardiganian gold medal at the Armenian Genocide Museum-Institute (Yerevan) on June 8, 2019, and a new tribute was paid to him at the Avetik Isahakyan Central Library on June 14. **Naji Naaman** is still working in order to instill his sayings: "Free and open culture makes peace" (1969); "Culture can neither be purchased nor sold" (2004); and "If the pen fails, the sword's attempts will be in vain" (1993). He hopes that two more of his sayings can also be instilled – the fourth: "Freeness from charge is contagious," (2008) and the fifth, which calls on us to "Keep the book alive," (2018).

1. extracts
from *the letters*

1. struck

Once you are struck in the head,
Do not expect to hear
The thunder strike

1973

2. essayist

We all have feelings,
Yet, neither one of us is necessarily a poet;
At becoming one, we are merely trying ourselves

1999

3. ignorance

No one knows me
As much as I know myself;
Nevertheless, I hardly know myself

1973

4. compassion

It is to remember the slightest harm committed to others,
And to forget the worst of all harms suffered
from by others

1997

5. the saber and the plume

It is useless to revert to the saber,
Once the plume is defeated

1993

I. లేఖా సారాంశాలు

1. శిరాఘాతం

తలకు గట్టి దెబ్బ తగిలినాక
ఉరుము ధ్వనిని
వినాలనుకోకు – 1973

2. వ్యాసుడు

మనందరికీ అనుభూతులున్నాయి
అయినా అందరం కవులం కాలేము
కవులు కావడానికి ప్రయత్నమయితే చేస్తాం – 1999

3. అజ్ఞానం

ఎవరికీ తెలీదు
నాకు నేను తెలిసినంత;
కాని, నాకూ తెలియదు నా గురించీ పూర్తిగా – 1973

4. కరుణ

ఇతరులకు కలిగిన కొద్ది హానినైనా గుర్తుంచుకోవడం
ఇతరుల వలన కలిగిన తీవ్ర కష్టాలనైనా
మరచిపోవడం – 1997

5. ఖడ్గం – పింఛం

వెలుగులు విరజిమ్మిన
పింఛం ఓడిపోయాక
కత్తి దూయడం అవివేకం – 1993

6. prophecy

Every man is a prophet.
Within him life begins, within him life ends

1988

7. happiness

If we adopt:
From Polytheism the respect of the land and of the ancestors,
From the religions of the Far-East spiritualism,
From Judaism perspective and constancy,
From Christianity love and forgiveness,
From Islam the warmth of faith,
From Laicism understanding and openness,
From Humanism the unitary step,
We would be
The happiest of all men

1990

8. homeland

Is the parcel of land
Where we can live our freedom;
It might be so large, including the universe,
Or so small, limited to our imagination

1990

9. vision

... Realizing that time has come for their leader to integrate, his people gathered around him awaiting his ultimate recommendations. He said to them:

Free yourselves from the material as I did, myself, when, at seven, I offered a poor child in district my favorite toy which thus, almost failed to make me lose the meaning of donation.

6. జోస్యం

ప్రతి వ్యక్తీ ఒక ప్రవక్త.
ప్రారంభమవుతుంది జీవితం అతడిది జననంతో
ముగుస్తుంది మరణంతో - 1988

7. సంతోషం

మనం అవలంబిస్తే-
బహు దేవతారాధన నుంచి పెద్దలను, మాతృభూమిని గౌరవించడం,
తూర్పు దేశాల నుంచి ఆధ్యాత్మికా వాదాన్ని,
యూదుల నుంచి స్థిరత్వాన్ని,
క్రైస్తవమతం నుంచి ప్రేమ, క్షమను,
ఇస్లామ్ నుంచి విశ్వాసపు వెచ్చదనాన్ని,
ఇతర మతాలనుంచి అవగాహనా విధానాన్ని,
మానవత్వం నుంచి ఏకతా భావాన్ని,
మనం అందరికన్నా ఎక్కువ సంతోషంగా ఉంటాం! - 1990

8. మాతృభూమి

అది ఒక చక్కని ప్రదేశం
మనం స్వేచ్ఛగా జీవిస్తాం
అది విశ్వమంత విశాలమైనది కావచ్చు
మన ఊహనుబట్టి చాలా చిన్నదీ కావచ్చు - 1990

9. దృష్టి

ధర్మవేత్త, సద్గురువు, నాయకుడు నిష్క్రమించే
సమయాన సమావేశమైన అనుయాయులతో ఇలా పలికినాడు-

- మీరు భౌతిక సంపదలను విడనాడండి నాలా!
  నా ఏడవ సంవత్సరంలోనే పేద పిల్లాడికి
  నాకెంతో ఇష్టమైన ఆటబొమ్మనిచ్చి దానంలోని గొప్పతనం గ్రహించాను.

Free yourselves from passion as I did, myself, when at seventeen, I sacrificed love for friendship.

Free yourselves from knowledge as I did, myself, when at twenty-seven, I was finally done with collecting degrees, which almost led me straight to vanity at the expenses of humbleness.

Free yourselves from fame as I did, myself, when at thirty-seven, I realized it merely stood for fantasy.

Free yourselves from metaphysical thoughts as I did, myself, when at forty-seven, I acknowledged to leave truth to the truth.

Free yourselves from socializing as I did, myself, when at fifty-seven, I realized the hypocrisy in human behavior.

Free yourselves from your alike ones and live as hermits if, as I did at sixty-seven, you happen to experience the loss of all of your true friends.

Free yourselves from the thought as I did, myself, when at seventy-seven, I stopped writing and tore my books to pieces, which had cut me off from nature.

Free yourselves from your body as much as possible. So that, when the day comes, you will be able to free yourselves from life, which you know, and integrate what you still ignore...

1999

– మీరు ఉద్రేకాలను, ఉద్వేగాలను విడనాడండి నాలా!
నా పదిహేడవ ఏట స్నేహం కోసం ప్రేమను త్యాగం చేసాను.

– మీరు జ్ఞానాన్ని విడనాడండి నాలా!
నా ఇరవై ఏడవ ఏట నేను గ్రహించాను ఈ డిగ్రీలు, పట్టాలు
గర్వాడంబరాలకు దారి తీస్తాయని.

– మీరు కీర్తి ఖ్యాతులను విడనాడండి నాలా!
నా ముప్పై ఏడవ ఏట నేను గ్రహించాను అది కేవలం
అద్భుత భావనలేనని.

– మీరు అలౌకిక, వేదాంత భావనలను త్యజించండి నాలా!
నా నలభై ఏడవ ఏట నేను సత్యాన్ని సత్యానికి వదిలి వేసాను.

– మీరు సామూహిక, సరదాలను విడనాడండి నాలా!
నా యాభై ఏడవ ఏట గమనించాను అవి కేవలం వేషభాషలేనని,
నిజమైన వ్యక్తిత్వాన్ని చెప్పలేవని.

– మీరు సర్వసంగ పరిత్యాగులైన సాధువులుకండి నాలా!
నా అరవై ఏడవ ఏట నేను గమనించాను నా స్నేహితుల్ని
చట్టాల్ని దాదాపుగా కోల్పోవడానిని.

– మీరు ఆలోచనల నుంచి విముక్తులు కండి నాలా!
నా డెబ్భై ఏడవ ఏట ప్రకృతి నుంచి నన్ను వేరుచేసిన ఈ
ఈ ఆలోచనలను, పుస్తకాలను చింపి ముక్కలు చేసాను.

– మీరు మీ దేహ లాలస నుంచి ముక్తులు కండి నాలా!
అంతిమరోజు వచ్చినపుడు, జీవన బంధాలనుంచి
తేలికగా విడుదల కాగలరు. అప్పటికీ గుర్తించని
ఆ పరమాత్మతో ఐక్యం అవుతారు.

extracts
from *the emancipated*

1. the breeze

(prior to the setting up of the notions of time and space)

I am a breeze whistling across the universe, with no limit whatsoever, neither of time nor of space, ending up its eventful journey inside the lungs of an infant. Only then, did I learn to value life of which I became part and parcel.

1995

2. melody

(in a land which has regained its freedom)

Having fought to death against one another, populations eventually vanished from a land that had regained its freedom; only melody would last in memory, dreamt of by some genius who vainly aimed at a rapprochement amongst the enemies. And at the end it was nature, through its birds, its trees and its rivers, that tuned up the melody of existence, that of intelligence and of strength.
Yes, it is me which nature tuned up.

1997

3. the poem

(era of serenity on the banks of the Volga)

The memory of a population moved me in some poem written by an anonymous poet which says:

My child,
If one day you happen feel nostalgia for me,
When I will have already reached the heavens with my passing away,
Live your life intensely and,
When you have experienced integration in your turn,
Come join me in my hermitage,
In the being and the nothingness,
You will find me up there,
A quill pen in the hand, a piece of paper in front of me,
Searching for some revival

- 1997

II. దాస్య విముక్తులు

1. గాలి *(కాల ప్రదేశాల ఉనికికి ముందు)*

నేను విశ్వమంతటా విహరిస్తున్న అనంత వాయువీచికను కాల ప్రదేశాలతో నిమిత్తం లేకుండా సంచరించి చివరకు పసిపాప శ్వాస కోశాలకు చేరుకున్నాను, నా యాత్ర చివరి మజిలీగా. అప్పుడు నేను జీవంలో భాగమై జీవపు విలువను గ్రహించాను.

2. శ్రావ్యత *(స్వేచ్ఛను పొందిన దేశం)*

నిరంతర కలహాలతో తమను తాము నిర్మూలించుకున్న దేశంలో పరపీడన విముక్తి ఎవరో ఓ స్వాప్నికుని శ్రావ్యమైన భావనా శకలం. అంతిమంగా అది పక్షులు, చెట్లు, నదీనదాల ద్వారా నిలిచిన ప్రకృతి శక్తి సామర్థ్యాలకు చక్కని ఉదాహరణం.
అవును. అదే నేను. ప్రకృతి మలచిన జీవనరాగం – 1997

3. కవిత *(వోల్గా నది ఒడ్డున ప్రశాంతత)*

ఇది ఒక గుంపు ప్రజల జ్ఞాపకం. జానపదుల గీతం నుంచి–
– నా బిడ్డలారా! ఏదో ఒకరోజున నన్ను మీరు గుర్తుకు తెచ్చుకునేప్పటికి నేను స్వర్గానికి చేరుకునే ఉంటాను. మీ జీవితాన్ని మీరు నిశితంగా అనుభవించండి. మీ సమయం గడిచినాక వచ్చి నన్ను కలుసుకోండి. నా ఆశ్రమంలో, అనంతశూన్యంలో, పరమాత్మలో నన్ను మీరు కనుగొంటారు చేతిలో ఓ కాగితం–కలంతో పునర్జీవనానికై అన్వేషిస్తూన్న నన్ను... – 1997

4. the rock

(romantic instant in the Gobi desert - Mongolia)

I am this time a motionless rock never neared so far by a human. Two lovers engrave their love on this rock, making me the witness of their passion and its history.

1995

5. consciousness

(dismissed at a time of fighting)

And I was imposed someone on whom I also am imposed. Side by side we struggled together exemplarily in our adolescence, and then relentlessly during our youth. Choosing the political career as a means of existence, in which field he succeeded to make himself a name, he ended up acceding power of which he abused. Answering my question: “why are you doing this and what has become of exemplarity and of struggle?”, he justified the oppression of others with the need of preserving what he had acquired.
That day I was dismissed.

1997

6. the ghost

(off time space)

I am back to power, off time and space,
far from any feeling and any reality...

1997

7. the honorable

... Death hung around the hermitage of the honorable man.

At first, discovering the model life the old man had led, it spared him. The honorable man calling on death, it ended up granting him his wish. The honorable man mingles with nature through cosmic interaction, exactly like all beings before and after him, becoming thus, part of this reality for which he had done so much, aiming at dreading it.

4. **కొండ** ***(మంగోలియా గోబి ఎడారిలో మధురక్షణం)***

ఏ మానవుడూ దరిచేరని నిశ్చలమైన పెనుకొండను నేను. ఇద్దరు ప్రేమికులు నాపై వారి ప్రేమను గుర్తులుగా చెక్కినారు; చరిత్రలో శాశ్వతంగా నిలిచిన వారి ఉద్వేగభరితమైన ప్రేమకు సాక్షిని నేను.

– 1995

5. **స్పృహ** ***(పోట్లాటలో కోల్పోయినది)***

నామీద ఆధారపడ్డవాడిపై నేను ఆధారపడినాను. పక్కపక్కనే ఉంటూ ఇద్దరం బాల్యం నుంచి యవ్వనంలోకి చేరుకున్నాం నిరంతరం శ్రమిస్తూ. రాజకీయాల్ని జీవన విధానంగా మార్చుకోగా అతడు పేరు తెచ్చుకుని, అధికారాన్ని అనుభవించి, దుర్వినియోగం చేసినాడు. నేనతడిని అడిగాను– 'ఎందుకిలా చేసావు? ఏమైంది నీ నీతివంతమైన వ్యక్తిత్వానికి, నిజాయితీకి?'

అతడన్నాడు– 'పదవిని నిలుపుకోవాలంటే ఇతరులను

అణగదొక్కాల్సిందే'–

ఆరోజే నన్ను ఉద్యోగం నుంచి తప్పించి జైలులో పడవేసాడు అతడు.

– 1997

6. **దయ్యం** ***(కాల ప్రదేశాలు లేనప్పుడు)***

నేను మరల అధికారాన్ని చేజిక్కించుకున్నాను
కాలప్రదేశాలు, అనుభూతులు, వాస్తవాలు ఇవేమీ లేనిచోట.

– 1997

7. **గౌరవనీయులు**

ఓ గౌరవనీయుడైన వ్యక్తి ఆశ్రమంలో మృత్యువు సంచరిస్తున్నది.

–తొలుత అది ఓ వృద్ధుడి సాధారణ ఆదర్శవంతమైన జీవితాన్ని గమనించి అతడిని విడిచిపెట్టింది. గౌరవనీయుడైన వ్యక్తి మృత్యువుని పిలిచినప్పుడు అతడి ఆహ్వానాన్ని మన్నించింది. అతడు ప్రకృతితో అత్యంత సహజంగా ప్రకృతి ధర్మాలను అనుసరిస్తూ జీవించినాడు. అలా అతడు జీవన విధానంలో భాగమైనాడు.

His family and his people rush in from everywhere to pay a last tribute to the great man. Some, detecting an incense aroma in the hermitage, proclaimed him Saint. Others, convinced of noticing a circle of light emerging from the same hermitage, proclaimed him new prophet.

Then the eldest son of the honorable man's eldest son unsealed the envelop wherein his grandfather's last will, and read loudly to the audience:

"My last will is inscribed in my life. Read it and take example of it. Keep in mind forever that nobody is better than anyone of you, as well as not anyone of you is better than any other person.

"As for me, I am only a simple human being, perhaps the first of the emancipated and of the integrated by spirit; my wish is not to be the last, knowing that I am neither the first nor the last of all those truly integrated.

"May the day of my departing be the day of the integration to the truth and of the cosmic emancipation. As of my grave, may it be set up very simply in my hermitage, with the words: *"Lies here a man of the green valley"* on the funeral plaque. May the door of my hermitage be, at last and as always, constantly open, with no perspectives of renovation, forlorn to the damage of time and to the moods of nature.

"My loved ones, be happy for me for, whatever big the area, its existence is even larger, and whatever the duration of time, its non-existence is even greater. In the same manner, whatever the omnipotence of the feeling, its non-existence is even more efficient, and whatever the dimension of reality, its non-existence is even more infinite".

May 1996

ఆఖరుసారిగా అతడిని చూసేందుకు కుటుంబ సభ్యులు, ఇతరులు నలుమూలల్నుంచి అక్కడకు వచ్చినారు. అతడి ఆశ్రమంలోని సుగంధ పరిమళాలను గమనించి కొందరతడిని 'సాధువు'గా కీర్తించినారు. ఆశ్రమం నుంచి వెలుగును చూసిన కొందరతడిని 'ప్రవక్త'గా భావించినారు.

అంతలో ఆ మహావ్యక్తి మనవడు తాతగారి వీలునామాను అందరి సమక్షంలో చదివినాడు.

–"ఇది నా జీవనమార్గం. అనుసరించండి మీరూ! ఎవరూ నీకన్నా అధికుడు కాదు, నీవూ ఎవరికన్నా అధికుడివి కావు.

నేను సాధారణ వ్యక్తిని. స్వేచ్ఛను పొందిన తొలి వ్యక్తిని, పరమాత్మతో ఐక్యమైనవాడిని. నేను మాత్రమే తొలి, ఆఖరి వ్యక్తిని కాకూడదు!

ఈరోజు నిజమైన విముక్తి దినంగా వర్ధిల్లును గాక. సత్యం, విముక్తి ఇక్కడ చరించగా నా సమాధి ఫలకంపై 'ఆకుపచ్చని లోయ నివాసి' అని వ్రాయబడునుగాక. నా ఆశ్రమద్వారం ఎల్లప్పుడూ తెరవబడి, ఏ మార్పులూ లేకుండా ఉండి అందరికీ ఆహ్వానమొసగును గాక!

నా ప్రియమైన బిడ్డలారా! నాకొరకు సంతోషించండి! కాలరహితమైన అనంత ప్రదేశంలోకి నేను నిష్క్రమిస్తున్నాను. సర్వశక్తివంతమైనది ఏదీ లేదని తెలియడం, వాస్తవపు పరిమితులేవైనా దానికి ఉనికి లేదన్నది మరింత వాస్తవమన్నది గ్రహించి మెలగండి!"

– 1996

extracts
from *the integrated*

1. the searcher

I catch him by night searching the trash baskets; after having blamed him, I leave him to his sad fate...

Then, I start watching out for the arrival of this poor person. At first, night after night, every morning; and finally, at every moment of the day. For our friend has got used to practicing his sad task and, instead of accomplishing it with discomfort as in his beginnings, he is starting to do it with regularity and professionalism; so much so, as the last time we did run into each other and our eyes met, I was the one who felt overwhelmed with shame.

1999

2. integration

Now that the deposition of the complainer and the work of the defense come to end, God-The-Judge, so far silent, must speak up and give his ruling.

And there bursts some light of darkness from the chap, at the same time prison and solace of freedom. Through it quietness incites me to meet with God-The-Judge and to listen to him, giving his verdict.

I thus, get near to watch with no gesturing, eyes closed. Some artificial glass introduces me to God-The-Judge, pronouncing a verdict based on some human consciousness which watchword is innocence; I then, realize that I am in presence of myself, that the contradictions vanish and that integration takes place.

III. అనుసంధానం

1. శోధకుడు

రాత్రుళ్లు చెత్తబుట్టల్ని శోధిస్తూ దొరికిపోతాడతడు. అతడిని నాలుగు తిట్టి అతడి దురదృష్టానికి అతడిని వదిలివేస్తాను నేను.

ఆ తరువాత అతడు రావడానిని గమనిస్తాను– రాత్రి తరువాత రాత్రి, ఆ తరువాత వేకువజామున, ఆనక ప్రతి పగలంతా, ప్రతి క్షణమూ... అతడు తన పనిని చేస్తూనే ఉంటాడు. మొదట కొంత మందకొడిగా సాగినా ఇప్పుడు చాలా చులాగ్గా, నైపుణ్యంతో చేస్తున్నాడు. ఆఖరిసారిగా నాకు తారసపడినపుడు మా ఇద్దరి కళ్లూ కలుసుకున్నాయి. కాని నేను సిగ్గుతో తలదించుకున్నాను.

– 1999

2. అనుసంధానం

వాద ప్రతివాదాలైనాయి గనుక న్యాయాధిపతి భగవానుడు ఇప్పటి వరకు మౌనంగా ఉన్నవాడు, ఇప్పుడు తన నిర్ణయాన్ని ప్రకటించనున్నాడు.

అవిగో మెరుస్తున్నవి చీకటి మెరుపులు అతడి నుంచి వెలువడి, దానితో పాటు జైలు, స్వేచ్ఛ యొక్క ఓదార్పు కూడా. ఆ నిశ్శబ్దం నన్ను న్యాయాధిపతిని కలిసేలా ప్రేరేపిస్తున్నది.

నేనలా ఏ సంజ్ఞలూ చేయకుండానే, కనులు మూసుకుని అతడిని సమీపిస్తాను. కృతకమైన అద్దం నన్ను అతడికి పరిచయం చేస్తుంది. మానవ స్పృహతో కూడిన తీర్పునిస్తున్నపుడు అమాయకత్వం ఆధార సూత్రంగా; నేనప్పుడు గమనిస్తాను నా ఎదుటే నేనున్నానని, అప్పుడు వైరుధ్యాలు తొలగి నేను పరమాత్మతో ఐక్యం చెందుతాను.

So, here I am, at the same time, in presence of prophets and wretched. I integrate myself to them and within them, with God-The-Judge and within him, for we all have the same fate; consciousness being actually, merely, the guaranty for human equilibrum, and for the non-expression of the multiple faces of dissuasion.

Here I am thus, and again, in the omnipotence of which I have never stopped being part, and in the being and the nothingness which I have never left.

Here I am, being even part and parcel of the omnipotence, of the being and the nothingness, for there's no way one can be contended with becoming a particle after death.

1998

3. the departing

After a nostalgic roundabout by the earth, place of a previous life, I pursue my eventful journey.

I constantly live with my Earthly memories, even after my roundabout. I thus, with no limit whatsoever, sail across time and space.

If I evolve in the absolute knowledge and universal truth on my way to the exploration of the revival and of what goes and will always go beyond Man, if I torment my spirit at every thought of some matter of worry: That concerning Man, His daily life and His future, His well-being and His freedom.

For without Man, what would life and death stand for? What would omnipotence with its two facettes: Knowledge and truth? and to ask myself: Why then, is Man's happiness on earth out of reach?

Confident, I am in Man's life up there since I am already there, myself. Yet, what about His life on earth? Is it possible to improve its conditions?

How can I do it from up there where I am?

నేనిప్పుడున్నాను ప్రవక్తలతోనూ, దుర్మార్గులతోనూ ఏకకాలంలో, వారందరితోనూ, దివ్య న్యాయాధిపతితోనూ అనుసంధించబడినాను. అందరి ఆఖరి గమ్యమూ ఒకటే గనుక మానవ సమతుల్యత చేతనలో కానవస్తుంది, కాదనే ముఖాలను కానరాకుండా చేసి.

ఇక్కడ నేనున్నానిప్పుడు ఆ సర్వవ్యాపకత్వంలో, నేనెప్పుడూ ఉన్నది అక్కడే, నేనెప్పుడూ విడిచివెళ్లని ఆ శూన్యంలోనే.

ఇక్కడ నేనున్నానిప్పుడు ఆ సర్వవ్యాపకతలో భాగమై శూన్యంలో భాగమై, మరణానంతరం ఓ రేణువుగా కాక ఓ అనంతంగా రూపొందుతున్నాను.

– 1998

3. వీడుకోలు

నా పూర్వజన్మలో నివసించిన ఈ భూమిని ఓసారి చుట్టివచ్చి జ్ఞాపకాలలో తేలుతూ నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను.

నేను జీవిస్తున్నాను భూమిపైని నా జ్ఞాపకాలలో, కాల ప్రదేశాలతో నిమిత్తం లేకుండా, ఏ ఆంక్షలు లేకుండా.

నేను పరిణామం చెందుతాను సంపూర్ణజ్ఞానం, విశ్వ సత్యంలో మానవుల పరిధికావల ఉన్నవాటిలో.

నేను నా ఆత్మను నిరంతర దిగుళ్లతో హింసపెట్టబోను; మానవ దైనందిన కృత్యాలతో, అతడి బాగోగులు, స్వేచ్ఛలాంటి విషయాలతో.

మానవుడు లేకుంటే జనన మరణాల చింతన ఎక్కడిది? సర్వవ్యాపకుని కున్న రెండు ముఖాలు జ్ఞానం, సత్యం అయినప్పుడు ఎందుకని మానవుడికి భూమిపై సంతోషం దక్కడం లేదు?

నేను మానవ జీవితాన్ని గడిపి పరమాత్మను చేరుకున్నాను. కాని పరమాత్మ భూమిపై ఎలా జీవిస్తాడో తెలుసుకోవాలనుకుంటున్నాను.

Death only, puts an end to hunger and to greed, to the dream of the devoted and to the rash, to the apprehension of the knowledge and to the ignorant.

It is through death that equality among all is eventually established.

My matter of worry is indeed Man... Yet, am I not myself in full integration, with Him and the Universe, off time and space, in life and death? Why would I worry then?

I am departing, I am telling you, freed of any expression, be it written or not. I said, I am departing, freed from any reflection, even restraint or limited. I am departing, freed from any call even on emancipation, from absolute knowledge and universal truth. Departing, is also Man, freed from the God of the Universe. Departing, is finally God of the Universe, freed, in His turn, from Man.

Departing I am; departing is Man; departing is God of the Universe.

Freed, I am; freed is Man, and freed is God of the universe.

1999

అతడి స్థితి బాగుండడానికి నేను పైనుంచి ఏదైనా ప్రయత్నం, సాయం చేయగలనా?

ఆకలికి, దురాశకు మంగళగీతం పాడుతుంది మృత్యువు. భక్తులకు, వ్యతిరేకులకు జ్ఞానులకూ అజ్ఞానులకూ కూడా మృత్యువు సమన్యాయాన్నిస్తుంది.

నా దిగులంతా మనిషి గురించే, అయినా నేనింకా పూర్తిగా పరమాత్మతో అనుసంధించబడలేదేమో! ఐక్యం కాలేదేమో! విశ్వంతో కాల, ప్రదేశాలతో జనన మరణాలలోనూ. లేకుంటే ఎదుకు నాకింత దిగులు?

నేను వెళ్లిపోతున్నాను. అన్ని వ్యక్తీకరణల నుంచి లిఖింపబడినవి, లేనివి; అన్ని బంధాలను, ప్రతిబింబాలను తెంచుకుని వెళ్లిపోతున్నాను. విముక్తి పిలుపు, సంపూర్ణ జ్ఞానం, విశ్వ సత్యం వీటన్నిటి నుంచి విడుదల చేయబడి. ఈ విముక్తి పరమాత్మలో ఐక్యం అయ్యేందుకు.

నేను నిష్క్రమిస్తున్నాను. మానవుడిగా నిష్క్రమిస్తున్నాను. విశ్వ నిర్మాత అయిన భగవానుడిగా వెళ్లిపోతున్నాను. స్వేచ్ఛగా, మానవ జన్మ నుంచి విడివడి వెళ్లిపోతున్నాను. ఈ విశ్వానికి భగవానుడిగా కూడా విడివడి స్వేచ్ఛగా నిష్క్రమిస్తున్నాను.

– 1999

extracts
from *the dreamer*

1. the last one

... During the last moments of his life, having given it serious thoughts, the dreamer came to the following conclusions:

God is born, he grows up then, and grows old in people's souls. Those who perceive Him in their own way believe that God created Man only to entertain himself, are thus, in their turn, devoting themselves to that distraction.

Those, however, who fear Him, do the same while devoting themselves so much, that they simply forget to live.

In search for a God, perceived in his own image, growing old in time and space and getting lost in the being, the nothingness, Man thus, forgets that death erases everything altogether, and totally integrates him to that, which he is looking for, or that, which he is not even in search for, yet.

Man, that thinking being, while dreading death, fears it even more. He thus, cannot reach the state of emancipation and that of integration in the afterlife as easily as do, the other elements of nature and of the universe. It is his duty to reactivate his mind in order to assimilate those two notions of emancipation and integration.

Besides, dreaming of a life after life, he pictures it identical to that which he is familiar with, and most of all, eternal too.

Yet, in this case, wouldn't it be dull? And Man, wouldn't he become God?

In his search for faith, Man keeps himself away from his close ones,

confronting himself to them. Shouldn't it rather, by this occasion, not get him closer to his own self-confidence, and to humanity in its great values?

IV. స్వాప్నికుడు

1. ఆఖరి స్వప్నం

నా జీవితపు ఆఖరి ఘట్టంలో, ఆఖరి క్షణాలలో నా ఆలోచనలను, ఓ స్వాప్నికునిగా, ఇలా ముగింపు వాక్యాలుగా వ్రాస్తున్నాను–

దేవుడు జన్మించి జనుల హృదయాలలో పెరిగి, వారి ఆత్మలలో వృద్ధుడౌతాడు. కొందరు దేవుడు మానవులను సృష్టించింది తన కాలక్షేపానికి అనుకుని అలా మెలుగుతారు.

దేవునికి భయపడే మరికొందరు అలా నిరంతరం భయపడుతూ జీవించడం మరచిపోతారు.

దేవుని అన్వేషణలో, దేవుని తన రూపుగా ఊహించుకుని కాలప్రదేశాలలో పెరిగి, వృద్ధుడైనా పరమాత్మలో, శూన్యంలోకి వెళ్లేప్పుడు కూడా మరణం అన్ని జ్ఞాపకాలనూ చెరిపి వేస్తుందని గ్రహించడు.

ఆలోచనాపూర్ణుడైన మానవుడు మృత్యువంటే భయపడతాడు మరింతగా. దాని వలన అతడు మోక్షాన్ని పొందలేడు, పరమాత్మలో ఐక్యం కాలేడు. ఇతర మూలకాల్లా మానవుడూ సంపూర్ణ విముక్తిని, పరమాత్మతో ఐక్యాన్ని చెందగలగాలి.

జీవితం తరువాత మరో జీవితం గురించి కలగంటూ తనకు తెలిసిన విషయాలతో శాశ్వత జీవనాన్ని కూడా ఊహించుకుంటున్నాడు.

తన శాశ్వత జీవనం ఎలా ఉండబోతున్నది, తాను పరమాత్మలో లీనమై పరమాత్మగా మారతాడా? అన్న చింతన బలీయం కాగా తాను నమ్మిన విశ్వాసంతో తనకు దగ్గర, తనలోనే ఉన్న దేవుడికి మరింత దూరమవుతున్నాడు.

As for faith itself, it represents, indeed, the easiest way to the unsure end, whereas the will to work for the sake of humanism is the most certain track.

As recently as yesterday, Man was still enduring nature more than cherishing it. Today, Man uses and abuses of it. He had, so far, preserved its existence in a past of historically slow evolution.

Will Man manage to preserve nature that much, in a world envolving faster and faster, from today and on?

The Dreamer briefly concludes that, in short, there is no future for a humanity which is constantly self-divided - as far as differences in races, languages, territories, believes, and dogmas are concerned - united by the sole cupidity, and having forgotten all about humanism.

2000

2. from *the hymns* - 9

I am the newborn, the teenager,
The old man, the everlastingness,
I am the father, the fatigue,
The mother, the harvest

I am the inanimate, the eventful,
The cultivations, the crop,
I am the good, the gift,
The evil, the misery

I am love, compassion,
Hatred, unhappiness,
I am hope, expectations,
Fortune, destiny

ఆత్మవిశ్వాసంతో, సంపూర్ణ విలువలతో దేవుని చేరుకోవాల్సిన తరుణమిది కాదా!

నమ్మకం, విశ్వాసం దగ్గర, తేలికైన దారిని సూచిస్తాయి. కాని వాటికి తెలీదు అంతిమ గమ్యమెక్కడున్నదో.

నిన్నటి వరకు మానవుడు ప్రకృతిని ఆనందించేబదులు దానితో ఘర్షణ పడుతూనే ఉన్నాడు. ప్రకృతిని వాడుతూ, ధ్వంసిస్తూ పరిణామం చెందుతున్నాడు. ఈ మానవుడు తన ఎదుగుదలతో ప్రకృతిని పరిరక్షించగలడా?

స్వాప్నికుడు ఇలా నిర్ధారించినాడు– అనేక కారణాలతో వివిధ తెగలుగా, గుంపులుగా విడివడిన ఈ మానవులకు సరైన భవిష్యత్తు లేదు. ఎందుకంటే వీళ్లు మానవత్వాన్ని మరచినారు గనుక.

– 2000

2. స్తోత్రాలు - 9

నేను నవజాత శిశువును, యుక్తవయస్కుడిని
నేను వృద్ధుడను, నేను శాశ్వతత్వాన్ని
నేను తండ్రిని, నేను అలసటను
నేను తల్లిని, నేను పంటను.

నేను చలన రహితుడను, నేను కార్యమును
నేను వ్యవసాయాన్ని, నేను ఫలసాయాన్ని
నేను మంచిని, నేను కానుకను
నేను చెడును, నేను కష్టాన్ని

నేను ప్రేమను, నేను కరుణను
నేను ద్వేషాన్ని, నేను దుఃఖాన్ని
నేను ఆశను, నేను కామనను
నేను అదృష్టాన్ని, నేను విధిని

I am thought, truth,
Faith, the covet,
I am the seeing, the seeable,
And any star that shoots

I am life, death,
The being, the non-being,
I am God, immortality,
The all, the nothing

I am Man

2000

3. 11

I exist, therefore I am responsible;
You exist, therefore you are so;
We exist, therefore we are so;
Causality links us, thanks to solidarity;
For better and for worse,
Duty forces us to be so

2000

నేను ఆలోచనను, నేను సత్యాన్ని
నేను విశ్వాసాన్ని, నేను వంచనను
నేను దృష్టిని, నేను దృశ్యాన్ని
నేను రాలిపడే నక్షత్రాన్ని.

నేను జీవితాన్ని, నేను మరణాన్ని
నేను జీవిని, నేను నిర్జీవిని
నేను దైవాన్ని, నేను అమరత్వాన్ని
నేను అన్నీ, నేను శూన్యాన్నీ.

నేను మనిషిని. – 2000

3. స్తోత్రాలు - 11

నాకున్నది ఉనికి, నాకున్నది బాధ్యత
నీకున్నది ఉనికి, నీకూ బాధ్యత ఉన్నది.
మనకున్నది ఉనికి, మనకూ బాధ్యతలున్నాయి.
కారణం కలుపుతుంది మనల్ని, సంఘటితుల్ని చేస్తుంది.
మంచికైనా, చెడుకైనా.
విద్యుక్తధర్మం మనల్నిలా చేయిస్తుంది.

extracts
from *the alpha-omega*

1. from *the departing*

what a waste of time
Letting ourselves be deluded with illusions
Hoping for an encounter or a kiss;
What a waste of time
Picturing the impossible and day-dreaming;
What a waste of time
On earth, at sea and in the air,
Wanting to travel;

God! How nostalgic, though
For that unnecessarily wasted time!

2002

2. about life

My way back from the journey of life
And which I try to figure out and analyze,
Not without philosophy,
I have got much more questions than answers

2002

3. the last tears
Just dropped:
They are departing tears;
Will they be sad and warm,
Like for some parting?
Or happy and melodious,
Like for emancipation?

V. ఆల్ఫా - ఒమేగా

1. వీడ్కోలు సమయమప్పుడు

ఎంత సమయం వృథా అయ్యింది-
ఈ భ్రాంతులలో-
ఒక ముద్దు కోసం, ఓ పరిచయం కోసం.
        ఎంత సమయం వృథా అయ్యింది
        అసాధ్యపు ఆలోచనలకు, పగటి కలలకు
ఎంత సమయం వృథా అయ్యింది-
నేల, నింగి, నీటిపై ప్రయాణిస్తూ;

దేవుడా, ఈ జ్ఞాపకాలు
వృథా అయిన ఆ సమయం గురించి - 2002

2. జీవితం

జీవన ప్రయాణం నుంచి తిరిగి వచ్చి
దానిని విశ్లేషించే ప్రయత్నం, వేదాంతపరంగా
అయితే, నాకు దొరికాయి జవాబులకన్నా
ఎక్కువగా మరిన్ని ప్రశ్నలు.

3. ఆఖరి కన్నీటి బొట్లు
ఇప్పుడే రాలి పడినాయి.
అవి వీడ్కోలు అశ్రువులు
విచారంగా ఉన్నపుడు శీతలంగా ఉంటాయా?
లేక విముక్తి నాటి ఆనంద బాష్పాలలా
సంతోషంగా, వెచ్చగా ఉంటాయా?

The last tears just dropped, like a storm,
Here they come inciting me to embark,
And here I am, embarking
With such a non-describable joy!

I am humming a hymn,
A hymn to departure which I have never written;
I am humming it for the first time,
While agonizing for the first time;
I am still humming it;
Hoping, when it is over, to depart;
I am still humming it,
And here I am departing,
Here I am, joyfully, crossing!

2002

నేను రాల్చిన ఆఖరి అశ్రువులు, తుఫాను లాంటివి
నన్ను ఉద్రేకపరచినాయి.
నేనిప్పుడు ఇక్కడ ఉన్నాను
వర్ణించలేని ఆనందంతో!

నేను ఆలపిస్తున్నానొక రాగాన్ని
నేను వ్రాయని వీడ్కోలు పాటను
దానిని తొలిసారి పాడుతున్నాను
తొలినాటి బాధతో
ఇంకా ఆలపిస్తూనే ఉన్నాను.
అది పూర్తయినాక నిష్క్రమిద్దామని;
అయినా, గానం చేస్తూనే ఉన్నాను
ఇప్పుడు నేను నిష్క్రమిస్తున్నాను
దీనిని దాటుతూ, సంతోషంగా, ఇక్కడ....

– 2002

from *the listener*

1. cane

Cane what did you do, or rather, what did Man make of you? Did you kill your brother, or was it rather Man who incriminated you with his death after having created you in his imagination?

Were it true, that God favored Abel over you, accepted his gifts yet, rejected yours, as well as your love for Him, and did not acknowledge your toil; I would be ready to grant you mitigated circumstances you, the weak being both mentally and physically. However, were it Abel who killed you, despite all marks of affection that God had provided him with, I would have never forgiven him.

2002

2. compassion

I find it, there crucified. I find it there again, sacrificing itself to death to rescue others.

No communication between us since we already cohabitate.

2002

3. mills

Cervantes, I have been looking for you for quite some time yet, I only came across Don Quichotte straddling Rosssinante on the way to his mills, followed by Sancho, his faithful companion perched on his donkey.

VI. శ్రోత

1. కెయిన్ (Cain)

ఏం చేసావు నీవు ఓ కెయిన్? లేక మనిషి నిన్ను తొలి హంతకుడిగా వ్రాసినాడా? నీవు నీ సోదరుడిని చంపినావా? లేక మానవుడు తన మరణానికి నిన్ను ముడిపెట్టేందుకు నిన్ను ఊహాలోకంలో చిత్రించినాడా?

అబెల్ (Abel)ను ఎక్కువగా ప్రేమించి, అతడి కానుకలను స్వీకరించి నట్లయితే, నీ కానుకలను ప్రేమను, తిరస్కరించినవాడు అతడిని కాపాడే వాడు కాడా! నాకు ఎందుకో అనుమానం. తిరస్కరింపబడిన నిన్ను అబెల్ (Abel) చంపినట్లయితే అతడిని ఏనాడూ నేను క్షమించి ఉండేవాడిని కాదు. ఎందుకంటే అతడికి దేవుడి ప్రేమ లభించింది, నీకు దక్కలేదు గనుక.

– 2002

2. కరుణ

నాకు కనిపించిందిక్కడ శిలువ వేయబడి,
నాకు మరల కనిపించింది ఇతరులకోసం మరణిస్తూ
మనం కలిసి ఉంటున్నాం కనుక సమాచారం లేదు మన మధ్యన.

– 2002

3. గాలిమరలు

సెర్వాంటెస్, నేను చాలా రోజుల్నుంచి నీకోసం ఎదురుచూస్తున్నాను. డాన్ క్విక్సోటె తన గుర్రం రొజిన్నాంతె మీద గాలిమరల వేపు వెళ్తూ నాకు కనిపించినాడు. అతడికి తోడుగా 'సాంచో' పోతున్నాడు గాడిదమీద.

Dear Miguel, you have immortalized Don Quichotte in people's mind and imagination and, good for you, for I cannot picture you in the search for your hero who is nobody else but you.

So, get the two of us started for the adventure, for the quest with Don Quichotte and Sancho!

2002

4. dag

Hammarskjöld, you were second to become Secretary General of the United Nations Organization. Coming from Sweden, a country which forgot about war for a longtime, your mission was to preserve peace in the world, as much as possible. Man of duty, you have acted in favor of the organization's autonomy of decision, with great success. How regretful and nostalgic you must feel nowadays, noticing how this same organization has become the emblem of unilateralism and common thought.

2002

5. sons

Your sons, George Washington, you, the liberator of the United States of America; your sons, you, who acted with integrity and fairness for a better humanity; look at them two centuries after your departure, and despite the experience they have gained since, look at them, conquering space till "Mars" in search for watery life, leaving abundant water of the earth, vowed for pollution, and forcing millions of underprivileged humans to die of thirst!

Are those the sons that you wanted, Washington?

2002

ప్రియమైన మిగ్యుల్ సెర్వాంటెస్! నీవు డాన్ క్విక్సొటె పేరును ప్రజల మనసులలో, నాలుకల మీద చిరస్థాయిగా నడయాడేట్లు చేసినావు. నీ నాయకుడు నీవే నన్నది నాకు తెలుసు.

పద, వెళ్దాం మనమిద్దరం అన్వేషణకు డాన్‌క్విక్సొటె, 'సాంచొ'లతో!

4. దాగ్ (Dag)

హమ్మర్‌జోల్డ్ (Hammarskjold) నీవు ఐక్యరాజ్యసమితి రెండవ సెక్రటరీవి. యుద్ధాన్ని చాలాకాలం క్రితమే మరచిపోయిన స్వీడన్ దేశం నుంచి ప్రపంచంలో శాంతిని కాపాడేందుకు వచ్చినావు. విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తూ సంస్థ యొక్క స్వతంత్రతను విజయవంతంగా కాపాడినావు. ఇప్పుడది ఏకపక్ష సిద్ధాంతాలకు, మామూలు ఆలోచనలకు చిహ్నంగా మారడాన్ని చూస్తే ఆవేదనతో కుమిలిపోతావు.

– 2002

5. పుత్రులు

ఓ జార్జి వాషింగ్‌టన్, అమెరికా సంయుక్త రాష్ట్రాల విముక్తి పోరాట నేతా, నీవు పరితపించావు మెరుగైన మానవత కోసం. కాని, నీ పుత్రులు, నీవు నిష్క్రమించిన రెండు శతాబ్దాల తరువాతటి వాళ్లను చూడు– వీళ్లు సుదూర గ్రహమైన అంగారకుడి (Mars) వద్దకు వెళ్లగలిగారు. అక్కడ నీటి జాడలను కనుక్కుందామని. కాని, ఈ భూమిపై ఉన్న నీటిని కలుషితం చేసి మిలియన్లకొద్ది ప్రజలు దాహంతో అలమటించేట్లు చేస్తున్నారు.

వీళ్లే నీ పుత్రులవుతారని అనుకున్నావా, ఓ వాషింగ్‌టన్?

– 2002

extracts
from *the memories*

1. from *the introduction*

My child,

So many times has your grandfather said to me, that figures had killed him, meaning his administrative work which, exclusively including accounting, had kept him away from writing.

As for me, I would rather say letters have killed me, for I misused most of them, that is for the writing of non-literary works. Those, nevertheless, turned out to be useful and gained great success; they also helped me earn my living. Yet, they kept me away from literary writings which, alone, constitute a treasure of creation.

You who are in search of emancipation,

Know that every human being has roots of which he must be proud, whatever they may be; provided he stuck to their benefits and discarded their defects.

Your roots date back from the land of the prophets, the apostles and the saints. I am not only talking about those among them who are well-known; but also about those prophets, apostles and saints, passionate about knowledge and culture and about every man who lived his humanity according to the acknowledged values in his time.

Your roots, my child are in the Orient, heart of the earth:

The Aramaeans, discoverers of El, the unique God, gave you your last name, for Naaman is servant of El. As for Naaman the Syrian, chief of the Aramaean army, he was healed of leprosy in the ninth century B.C. by the prophet Elisha while battling seven times in the Jordan river. In addition, the Aramaean was the language of the Christ, himself.

VII. జ్ఞాపకాలు

1. ఉపోద్ఘాతం నుంచి

నా ప్రియమైన కుమారుడా,

అనేకమార్లు నీ తాతగారు నాతో అన్నారు– "సంఖ్యలు నన్ను చంపాయి" అని. అంటే పరిపాలన, లెక్కలు, వ్యాపారం ఇవన్నీ తనను రచనల నుంచి దూరంగా ఉంచాయన్న భావంతో.

నేనంటాను– "అక్షరాలు నన్ను చంపాయని". ఎందుకంటే వాటిని నేను దుర్వినియోగపరచాను. వాటిని సాహిత్యం కానివాటిలో ఎక్కువ వినియోగించాను. అయినా అవి నాకు ఉపయోగపడినాయి. లాభాల్ని తెచ్చినాయి. కాని, అవి నన్ను సృజననిధికి దూరంగా ఉంచాయి.

విముక్తి కోసం పరితపిస్తున్న నీవు తెలుసుకో–

– ప్రతి మనిషీ తన మూలాల్ని గుర్తుంచుకోవాలి. వాటిలోని మంచిని పెంపొందించి చెడును తొలగించివేయాలి.

– నీ మూలాలు ప్రవక్తల కాలంనాటి దేశం నుంచి ఉన్నాయి. ప్రవక్తలు, సాధుసంతులు ప్రఖ్యాతినొందినవారు, మానవ విముక్తికై పరితపించినవారు, జ్ఞానాన్ని, నాగరికతను పరిఢవిల్లేట్లు చేసినవారు. ఆయా కాలాల్లో జ్ఞానదీపాల్ని వెలిగించినారు.

– నీ మూలాలు, కుమారా, ప్రాచ్య దేశాలలో ఉన్నాయి.

ఆర్మీనియన్లు 'ఎల్' దేవుని కనుగొన్నవారు. నీ పేరులో ఉన్న 'ఎల్' అదే. నామాన్ 'ఎల్' దేవుని సైనికుడు. సిరియా దేశస్థుడైన నామాన్ ఆర్మీనియన్ సైనికాధ్యక్షుడు క్రీస్తుపూర్వం తొమ్మిదవ శతాబ్దిలో ఎలిషా ప్రవక్త దయతో 'లెప్రసీ' వ్యాధి నుంచి విముక్తుడైనాడు. జోర్డాన్ నది వద్ద క్రీస్తు మాట్లాడిన భాష అరమిక్ – ఆర్మీనియన్ భాష.

You are also a child of Phoenicia of the Canaanites, the inventors of writing which acquisition they did not preserve long yet, enrich themselves with others' civilizations, losing thus, their identity.

You are also a child of Arabs who fought, matter and fact, for justice in glorious behaviors, less noticeable nowadays, and which revival, some day, seems to be a hopeless case.

You are the child of Lebanon which success is exemplary, individually speaking yet, not nationwide because of some expanded mercantilism.

Finally, you are the child of an oriental Church rooted in History though divided, and which narrators still tune hymns for the glory of God.

Be proud about it, my child. Bear, and always and above all, remember that your are at the same time the child of the moment and of humanity as a whole.

And do not forget that you are the child of a family which members have never oppressed others. For it only takes Man to fully live his humanity, not to oppress in the widest, exhaustive sense of the term. Free your consciousness, even in jail where you stagnate after an iniquitous verdict instead of loading it, unfairly, rejoicing of freedom...

1998

– నీవు ఫొనిషియాకు చెందిన కానన్తైట్ల పుత్రుడివి. వాళ్లు 'లిపి (వ్రాయడం) కనుగొన్నారు. ఆ వ్రాత– 'Writing' ఇతర నాగరికతలను ప్రభావితం చేసింది.

– నీవు అరబ్‌ల పుత్రుడివి. న్యాయం కోసం, ధర్మ పరిరక్షణ కోసం వాళ్లు అనేక యుద్ధాలు చేసినారు. అటువంటి తత్వమీనాడు కానవస్తుంది అరుదుగా.

– నీవు లెబనాన్ పుత్రుడివి. విజయం వారి సొత్తు. వ్యాపార కాంక్షలో వెనకబడిందీనాడు.

– నీవు ప్రాచ్య చర్చి–దేవాలయాల పుత్రుడివి. ఇప్పటికీ చరిత్రకారులు సువార్త గీతాలు పఠిస్తారు. గర్వించుము కుమారా! పై అన్నిటికీ మించినది నీవు ఈ క్షణపు పుత్రుడివి. మానవత్వపు కుమారుడివి.

– గుర్తుంచుకో! నీవు ఇతరులను అణచివేయని కుటుంబానికి చెందినవాడివని మరచిపోకు. మానవత్వమనేది ఇతరులకు సాయం చేయడంలో ఉన్నది, అణచివేతలో కాదు. నీ చేతనను విముక్తం చేయి. జైలు నాలుగు గోడల మధ్య ఉన్నా, తీర్పు నీకు వ్యతిరేకంగా ఉండి నీపై పెనుభారం మోపినా చిరునవ్వుతో స్వీకరించు. స్వేచ్ఛలో ఆనందంగా జీవించు... స్వేచ్ఛకై...

– 1998



Naji Naaman

Born at Harissa (Lebanon) on May 19, 1954, **Naji Naaman** is a humanist, a writer and a culture promoter. Nicknamed "the crazy about gratis culture", he is trying to globalize such culture. In order to do this, he offers up his work and his money, and even gets into debts. Owner of Maison Naaman pour la Culture (1979), he established the Free Book Series in 1991, a series of annual literary prizes in 2002 (Naji Naaman literary prizes), another series of annual targeted literary prizes in 2007, as well as a literary and cultural salon (Wednesday Gathering) and a writing workshop. In 2008, he established a chain of public kiosks for free books, and a library of series and complete works. He created in 2011 the Naji Naaman Foundation for Gratis Culture (FGC), a non-governmental and non-profit organization. He inaugurated in 2012 "Mitri and Angélique Naaman Commemorative Room", and launched "The International Day for Gratis Culture" as well as a "Cultural Tourism" program. In 2013, he faced new challenges: "The Writers Museum – Fingerprints", the "Suites of Books presented to National and Public Libraries" and the "Monday Literary and Cultural Circle". With more than eighty eight titles including several literary works, he is translated into more than fifty five languages. Member of the Arab Cultural Academy, 2015; winner of the International Grand Prize of Poetry, Romania, 2002; he is nominated to several prizes, including the Premi Internacional Catalunya (since 2004). Recipient of a Ph. D. in Law and decorated by the IOISCW, 2014; a tribute was paid to him at the Avetik Isahakyan Central Library (Yerevan - Armenia), and Hranush Hakobyan, Minister of Diaspora, awarded him the decoration of the Armenian president Serzh Sargsyan, 2015. In 2017, he is President of the first Festival of Aphorists held in Tecuci (Romania), and is granted the title of Honorary Ambassador for Culture. He received the Aurora (Arshaluys) Mardiganian gold medal at the Armenian Genocide Museum-Institute (Yerevan) on June 8, 2019, and a new tribute was paid to him at the Avetik Isahakyan Central Library on June 14. **Naji Naaman** is still working in order to instill his sayings: "Free and open culture makes peace" (1969); "Culture can neither be purchased nor sold" (2004); and "If the pen fails, the sword's attempts will be in vain" (1993). He hopes that two more of his sayings can also be instilled – the fourth: "Freeness from charge is contagious," (2008) and the fifth, which calls on us to "Keep the book alive," (2018).

Dr. Lanka Siva Rama Prasad

డాక్టర్ లంకా శివరామప్రసాద్